ప్రజల మాట ప్రగతి బాట

ఎల్బీ నగర్ నియోజకవర్గం



హయత్‌నగర్‌లో జరిగిన మహిళల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి

## కారు గుర్తుకు ఓటేసి.. అభివృద్ధికి పట్టం కట్టండి

హయత్‌నగర్, అక్టోబర్ 15: కారు, కేసీఆర్‌కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో అభివృద్ధి పనులు చేయించుకోండని జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలారెడ్డి అభ్యర్థించారు. ఆదివారం హయత్‌నగర్ డివిజన్‌లోని రంగనాయకులగుట్ట కమ్యూనిటీ హాల్‌లో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో మహిళల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని పక్కా ప్రణాళికతో అన్నికాలనీల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. శివారు ప్రాంతాల అభివృద్ధికి కూడా ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని వివరించారు. కాలనీల్లో ప్రత్యేకంగా ముందు చూపుతో ఐదంతస్తుల్లో లిఫ్ట్ సౌకర్యంతో మహిళా భవనం ఏర్పాటుకు కృషిచేస్తున్నామని, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఉదయం నిద్రలేచినప్పటి నుంచి రాత్రి వరకు మీ ఇంటి ముందు అభివృద్ధికి సుధీర్‌రెడ్డి అహర్నిశలు కృషిచేశారని గుర్తు చేశారు. కరోనా సమయంలోనూ, వరదల సమయంలోనూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు అండగా నిలిచిన సుధీర్‌రెడ్డికి ప్రజలందరూ అండగా నిలువాలని కోరారు. జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహిళల కోసం ప్రత్యేకంగా కుట్టుమిషన్లు, మగ్గం వర్క్స్ కార్యక్రమాల ద్వారా నేర్పించి ఉపాధి అవకాశాలను కల్పించామని వివరించారు. కారు గుర్తుకు తప్పకుండా ఓటేసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని అతిభారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆరెస్ సీనియర్‌నాయకులు భాస్కర్‌సాగర్, యూత్ ప్రెసిడెంట్ డ్యాగల రాకేశ్ కుమార్, నాగరాజు, తొండ వెంకటేశ్, అయ్యన్న, స్వామి నాయక్, వీరన్న, దేవరాజు, అంజి, నరేశ్, మహిళా నాయకులు చింతమల్ల పుష్ప, అంజమ్మ, పద్మ, అలివేలు, చంద్రమ్మ, పార్వతమ్మ, అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ నేచురోపతి డే వేడుకలు..



హయత్‌నగర్, అక్టోబర్ 15: గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సిద్ధార్థ యోగా విద్యాలయం, డాక్టర్ రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నేషనల్ నేచురోపతి డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. హయత్‌నగర్, గాంధేయన్ బీఈడీ కళాశాలలో డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కేవై రామచంద్రరావు హాజరై మాట్లాడారు. ప్రకృతికి మనం ఏది ఇస్తే అది తిరిగి మనకిస్తుందని వివరించారు. నవంబర్ 18,19 తేదీల్లో హైదరాబాద్‌లోని తెలుగు లలిత కళా తోరణం, నాంపల్లిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి ప్రేమికులు, ఆరోగ్య శ్రేయోభిలాషులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ఆశ్రమ నిర్వాహకులు, గాంధేయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు ఎంవీ గోనారెడ్డి, తలకోల పురుషోత్తంరెడ్డి, ఆచార్య వడ్డ సుబ్రహ్మణ్యం, కేవీ అప్పారావు, ప్రసాద్, యానాల ప్రభాకర్‌రెడ్డి, బుర్ర దశరథగౌడ్, బొమ్మపాల గిరిబాబు, కె.ధనుంజయ్, డాక్టర్ మెరుగు మధు, ఎస్ఎన్ రెడ్డి, జాల మనోహర్, సత్యారెడ్డి, గుండాల గోవర్ధన్, డాక్టర్ మైనేని వాణి, బి.కృష్ణయ్య, మద్ది కరుణాకర్ పాల్గొన్నారు.

## వినికిడి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వనస్థలిపురం, అక్టోబర్ 15: వినికిడి, మాట సమస్య ఉన్నవారికోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హియర్ వెల్ స్పీచ్ సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ గంజి శ్రీలత కోరారు. వనస్థలిపురం పనామా డబుల్ రోడ్‌లోని సంస్థ క్లినిక్‌లో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సోమ, మంగళ, బుధవారాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 7గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 99856 31926, 97032 35513లో సంప్రదించాలని కోరారు.



చైతన్యపురిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు



కర్మన్‌ఘాట్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, రవి ముదిరాజ్, రాజిరెడ్డి, తదితరులు

# సకలం సంబురం

- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రకటనతో హర్షాతిరేకాలు
- పటాకులు కాల్చి.. స్వీట్లు పంచుకొని శ్రేణుల సంబురాలు
- హ్యాట్రిక్ కాయమని ధీమా



హయత్‌నగర్‌లో పటాకులు కాల్చి సంబురాలు చేస్తున్న జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు

ఎల్బీనగర్ జోన్‌బృందం, అక్టోబర్ 15: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేయడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. జై తెలంగాణ.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.

- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రకటనతోనే పార్టీ విజయం ఖాయమైందని.. ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయ్యిందని కొత్తపేట మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి తెలిపారు. కొత్తపేట డివిజన్ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మోహన్‌నగర్ చౌరస్తాలో సంబురాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ అమోదయోగ్యమైన మేనిఫెస్టోను ప్రజల ముందుకు సీఎం కేసీఆర్ తెచ్చారన్నారు. పేదల ప్రజల పార్టీ బీఆర్‌ఎస్ అని తేలిందని, రాబోయే ఎన్నికల్లో ఎల్బీనగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఘన విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాగిరి ఉదయ్ గౌడ్, జహీర్‌ఖాన్, బొగ్గారపు వరుణ్ చంద్ర, ఇటిక్యాల యాదగిరి, తాళ్ల శ్రీశైలం గౌడ్, ఆర్. కన్నయ్య ముదిరాజ్, జోగు కృష్ణ, జోగు నాగేశ్, నిఖిల్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రకటన తెలంగాణలో హ్యాట్రిక్ విజయానికి సంకేతమని గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవానీప్రవీణ్‌కుమార్, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు. గడ్డిఅన్నారం డివిజన్ పీఅండ్‌టీ కాలనీలో బీఆర్‌ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీశైలం యాదవ్, రమేశ్ ముదిరాజ్, వూర నర్సింహ గుప్తా, బాలా గౌడ్, సన్నీ యాదవ్, రవీంద్రారెడ్డి, బుచ్చయ్య చౌదరి, నర్సింహ, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం డైరెక్టర్ శైలజ, విజయలక్ష్మి, పరమేశ్వరి, అరుందతి, ఉమా, హసినా, నిరంజన్‌బీ, వరలక్ష్మి, స్వప్న తదితరులు
- కేసీఆర్ విజన్ బీఆర్‌ఎస్ విజయానికి మార్గాలు వేస్తుందని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం పాలకవర్గం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి అన్నారు. కర్మన్‌ఘాట్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటాకిని క్షీరాభిషేకం చేసి బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రవి ముదిరాజ్, రాజిరెడ్డి, రోజారెడ్డి, అంజిరెడ్డి, తిరుమలేశ్, సురేందర్‌రెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, సత్యప్రకాశ్, ఉమామహేశ్వర్, జంగయ్య, ప్రభాకర్, మల్లేశ్ గౌడ్, శేఖర్‌రెడ్డి, గోపాల్, యాదిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.
- సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉందని మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. హయత్‌నగర్ పరిధి వీరన్నగుట్లకాలనీలో బీఆర్‌ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్‌యాదవ్, నాయకులు ఏలుకొండ రాంకోటి, ప్రవీణ్‌రెడ్డి, పారంద నర్సింగ్‌రావు, కేకేఎల్ గౌడ్, వెంకట్‌రావు, తిరుమలకృష్ణ, నర్సింహ యాదవ్, సత్తయ్య, భాస్కర్, మధు, లష్కర్ కృష్ణ, శ్రీనివాస్, కరుణ, నవనీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.
- బీఆర్‌ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి ఆధ్వర్యంలో నాగోల్ చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత పటాకులు కాల్చి స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట ఈశ్వరయ్య, పల్లె సీతారాములు, డప్పు వినోద్, కాటెపాక రవి, రంగేశ్వరి, శ్యాంసుందర్, బద్దం శ్రీధర్, డప్పు వెంకటేశ్, ఎం.వెంకటేశ్ పాల్గొన్నారు.
- హయత్‌నగర్‌లో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, పార్టీ శ్రేణులు, మహిళలతో కలిసి పటాకులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, డ్యాగల రాకేశ్ కుమార్, తొండ వెంకటేశ్, పానుగోతు స్వామినాయక్, నాగరాజు, కుషనపల్లి వీరన్న, రాఘవేంద్రగౌడ్, రవినాయక్, దేవరాజు తిరుపతి, మందప్రశాంత్, నరేశ్ గౌడ్, వెంకటేశ్, మహిళా విభాగం సెక్రటరీ పుష్ప, అలివేలు, జ్యోతి, అన్నపూర్ణ శివ, మంద శ్రీకాంత్, అంజమ్మ, రాజు, తదితరులు పాల్గొన్నారు.



మోహన్‌నగర్ చౌరస్తాలో సంబురాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, ఉదయ్ గౌడ్, వరుణ్‌చంద్ర



గడ్డిఅన్నారం పీఅండ్‌టీ కాలనీ చౌరస్తాలో సంబురాలు చేస్తున్న బీఆర్‌ఎస్ మాజీ కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్, శ్రీశైలంయాదవ్, ఊర నర్సింహ గుప్తా తదితరులు



వీరన్నగుట్లకాలనీలో.. మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, తదితరులు



నాగోల్ చౌరస్తాలో స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకొంటున్న మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి

## సీఎం కేసీఆర్ నాపెద్ద కొడుకు..



హయత్‌నగర్, అక్టోబర్ 15: నాకు ప్రతినెలా పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న నాపెద్ద కొడుకు సీఎం కేసీఆర్. నాకు కంటి చూపు కానరాకుంటే కంటివెలుగు కార్యక్రమంతో వైద్యపరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేసిండు కేసీఆర్. నేను బతికున్నంత కాలం కేసీఆర్ సారుకు రుణపడి ఉంటా. ముసనోల్లంతా ఒక్కటై కారు గుర్తుకు ఓటేసి గులాబీ(బీఆర్‌ఎస్) పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి. నాపెద్ద కొడుకు కేసీఆర్‌ను మూడోసారి సీఎం కుర్చీలో కూర్చోబెట్టాలి.

– పాపకంటి లక్ష్మమ్మ, హయత్‌నగర్.